

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 29 మే 2025 4 పేజీలు




# వ్యక్తులకు ఆధార్ కార్డు...
# భూములకు భూధార్ కార్డు..!!



## - కొత్త రెవెన్యూ చట్టంలో భూధార్ కార్డుకు ప్రత్యేక స్థానం
## - భూములకు శాశ్వత గుర్తింపు నెంబరు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రెవెన్యూ చట్టంలో మొదటిసారిగా 'భూధార్ కార్డు' రాబోతుంది. వ్యక్తులకు ఆధార్ కార్డు మాదిరిగా.. రికార్డులో నమోదు చేసిన భూమికి ప్రత్యేక గుర్తింపు సంఖ్యతో భూధార్ కార్డు జారీ చేయనున్నారు.దీన్ని వ్యవసాయ, వ్యవసాయేతర భూములకు ఇవ్వనున్నారు. దీంతో సంబంధిత భూమి సమగ్ర వివరాలు తెలుసుకోవచ్చు. ఇది ఎలక్ట్రా నిక్ రూపంలో ఉంటుంది. ప్రభుత్వం త్వరలో తీసుకురాబోతున్న కొత్త రెవెన్యూ చట్టం (ఆర్వోఆర్)లో భూధార్ కార్డుకు ప్రత్యేక స్థానం కల్పిస్తోంది. 2లో



## ఇందిరమ్మ ఇండ్లతోనే పేదల సొంతింటి కల
# నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### - మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య రెంజల్**

గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదల సొంతింటి కలలను నెరవేర్చేందకై ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ యొక్క లక్ష్యమని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. రెంజల్ మండలంలోని కోనేపల్లి బాగేపల్లి గ్రామాలలో బుధవారం గ్రామంలోని నిరుపేదలైనటువంటి లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇంటి నిర్మాణం చేపట్టేందుకై భూమి పూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల సొంతింటి కలలను నెరవేర్చుదుకై ఇంద్రం పథకం ద్వారా ఇండ్లను మంజూరు చేసి, నిర్మాణం చేపట్టేందుకై నిధులను కూడా మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేని అన్నారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాయంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీ దేనాని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిరుపేదల సొంతింట కలలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి (మిగతా 2లో)

## ఎంపీ కృషితోనే
# పసుపు బోర్డు

### - పసుపు బోర్డు జాతీయ ఛైర్మెన్ పల్లె గంగారెడ్డి

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషితోనే నగరంలో పసుపు బోర్డు కార్యాలయం ఏర్పాటు అయిందని, పసుపు బోర్డు జాతీయ ఛైర్మెన్ పల్లె గంగారెడ్డి తెలిపారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని పసుపు బోర్డు కార్యాలయం కోసం కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమములో బుధవారం ఆయన బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 2019 ఎన్నికల సమయంలో అర్వింద్ పసుపు బోర్డు తీసుకవస్తామని హామీ ఇచ్చారాని అన్నారు. హామీ మేరకు పసుపు బోర్డు సాధించినట్లు తెలిపారు. పసుపు బోర్డు కోసం ఎంపీ కేంద్ర మంత్రులను కలిసారని పల్లె గంగారెడ్డి గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీని కలిసి నిజామాబాద్లో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని కోరారని తెలిపారు. ఆయన కృషితోనే పసుపు బోర్డు ఏర్పాటు (మిగతా 2లో)



## స్పెషల్ డ్రైవ్ ద్వారా 107 పోగొట్టుకున్న
# మొబైల్ ఫోన్ల రికవరీ

### - బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు
### - జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ వెల్లడి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సిఈ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోగొట్టుకున్న, చోరికి గురైన 107 మొబైల్ ఫోన్లను ( సుమారు 15 లక్షల విలువగల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగు తుందని తెలియజేశారు. ఈ మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఇప్పటివరకు 3150 మొబైల్ ఫోన్లు రికవరీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన, చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్‌కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలని, సిమ్ కార్డ్ బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త సిమ్ తీసుకోవాలన్నారు. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ వివరాలు సిఈఐఆర్ వెబ్సైట్లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులభంగా (మిగతా 2లో)

# వ్యక్తులకు ఆధార్ కార్డు... భూములకు భూధార్ కార్డు...!!

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఈ చట్టం అమల్లోకి రాగానే రెవెన్యూ శాఖ రికార్డుల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కమతాని(భూమి)కి భూధార్ నెంబరు కేటాయించనున్నారు. అయితే ఇది తాత్కాలికంగానే ఉంటుంది. భూములు రీసర్వే చేసిన తర్వాత శాశ్వత గుర్తింపు నెంబరు జారీ చేస్తారు. కొత్త ఆర్వోఆర్-2024 చట్టం అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని రెవెన్యూ, న్యాయ నిపుణులు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. భూ కమతానికి 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్య (యూనిక్ కోడ్)ను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.



వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేసే లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది.ప్రతి రైతు తన భూముల వివరాల సమాచారం ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదవుతుంది. ఇది భూయజమాని, స్థానం, విస్తీర్ణం తదితర వివరాలను సులభంగా గుర్తించేందుకు ఉపయో గప డుతుంది. భూమి ఉపయోగాన్ని నిర్ధారిం చడం, ఆక్రమణలు, అక్రమ కట్టడాలను నివారిం చడానికి దోహదపడుతుంది. విశిష్ట గుర్తింపు సంఖ్యలతో భూములను బ్యాంకింగ్, బీమా వ్యవస్థలతో సులభంగా అనుసంధానం చేయవచ్చు.భూ యజమాని హక్కుల గుర్తింపు, భూ వివాదాలను అరికట్టి పారదర్శకతను పెంచేందుకు ఆస్కారం ఉంటుంది. భూ వివరాలను సుల భంగా భద్రపర్చడం సులభమవుతుంది.కమతాలకు విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయిం చడంతో భూమికి గుర్తింపు ఇచ్చినట్లు అవు తుంది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య- నవీపేట్:**



నాళేశ్వర్ గ్రామానికి చెందిన బొప్పారం లావణ్య, బోడిగం చిన్నక్క పుప్పాల లక్ష్మి, బండి గంగాధర్ మొత్తం నలుగురు లబ్ధిదారులకు లక్ష 7వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నదొడ్డి ప్రవీణ్ బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ ద్వారా తక్షణ ఆర్థిక సాయం అందించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ. పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం సాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక చేత అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు, భీంరెడ్డి, పోతన్న, సంపత్, చిన్నయ్య, నవీన్, సాయిలు, రాజేశ్వర్, సాయిలు, సాయి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల సహకారమే లక్ష్యం

**సూర్య- నవీపేట్**



నిరుపేదల సొంతింటి కల సహకారమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నేతికుంట భగవాన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదోడి ఇంటి నిర్మాణ కల నెరవేరుస్తూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మండల కేంద్రంలో మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఎంపీడీవో నాగనాథ్ తో కలిసి ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు వేసి, భూమి పూజ కార్యక్రమం నిర్వహించి, లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. భగవాన్ మాట్లాడుతూ. నిరుపేదల సొంతింటి కల సహకారమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తున్నారు. మంజూరు పత్రాలు అందుకున్న వారు వెంటనే నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీంద్ర నాయక్, మాజీ ఎంపీపీ రాజేంద్ర కుమార్ గౌడ్, గంగాధర్, నేతికుంట గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాద్,ముల్లంగి గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటన

**సూర్య మాక్లూర్**

మాక్లూర్ మండల పరిధిలోని అమ్రాద్,ముల్లంగి(బి) గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటించారు.ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు.కేంద్ర బృందం వెంబడి ఎంపీడీవో లక్ష్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి సేద్యంతోనే ఆరోగ్యం

**సూర్య- నవీపేట్**



ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల వినియోగం వల్ల ఆరోగ్యకరమైన ఆహారం అందుతుందని మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సహజ వ్యవసాయ జాతీయస్థాయి పథకనికి నాళేశ్వర్ గ్రామాన్ని ఎంపిక చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం రైతులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సేంద్రియ వ్యవసాయంలో మొదటి దశగా 125 మంది రైతులను ఎంపిక చేయడం జరిగిందని. ప్రతి ఒక్క రైతు ఎకరం భూమిలో సేంద్రియ వ్యవసాయం ద్వారా పంటలు పండించాలని సూచించారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్ మాట్లాడుతూ. ప్రకృతి సేంద్రీయ వ్యవసాయానికి మా గ్రామాన్ని ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గోదావరి నది తీర ప్రాంతం కావడంతో పాడి, పశువులు అధికంగా ఉండే ప్రాంతం కాబట్టి ప్రభుత్వాలు ప్రోత్సహిస్తే సేంద్రియ వ్యవసాయంలో పంటలు పండించడానికి వ్యవసాయదారులు ముందుకు వచ్చి పంటలు పండిస్తారని అన్నారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా ప్రజల ఆరోగ్యాలతో పాటు పాడిపంటలు బాగుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వసంత్ కుమార్, మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు, ప్రవీణ్, పోతన్న, రమేష్, వసంత్, భోజనం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ జవాన్ కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బాగిర్తిపల్లికి చెందిన రామారపు విజయ్ కుమార్ అనే ఆర్మీ జవాన్ ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సింధూర్లో పాల్గొని బుధవారం స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ గంగయ్యగారి నర్సింలు ఆధ్వర్యంలో విజయ్ కుమార్ దంపతులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ భాగయ్య, నాయకులు భాస్కర్, పోచయ్య, రమేష్, మల్లేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎస్ఐగా పదోన్నతి పొందిన ఎస్ఐ ఉమేష్ కు ఘనంగా సన్మానం

**సూర్య నాగిరెడ్డి పేట్**



ఏఎస్ఐ గా సిహెచ్. ఉమేష్ చేసిన సేవలు ఎంతో అభినంద నీయమని స్థానిక ఎస్సై మల్లారెడ్డి, అన్నారు. నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో మూడు సంవత్సరాల పాటు ఏఎస్ఐ గా పనిచేసిన ఉమేష్ కు ఎస్ఐగా పదోన్నతి రావడంతో రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ పై వెళ్లారు. దీంతో బుధవారం నూతనంగా పదోన్నతి పొందిన ఎస్సై సిహెచ్. ఉమేష్ కు స్థానిక ఎస్సై మల్లారెడ్డి, తోపాటు పోలీస్ సిబ్బంది, శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాలంలో మండల ప్రజలకు ఏఎస్ఐ గా ఉమేష్ ఉత్తమ సేవలందించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లారెడ్డి, పోలీస్ సిబ్బంది,ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతోనే పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

రేవంత్ రెడ్డి అని, కాంగ్రెస్ ప్రభుత్వందేని అన్నారు. లబ్ధిదారులు భయాందోళనకు గురికాకుండా ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో చేపట్టుకోవాలని,ఎవరైనా అధికారులు ఇబ్బందులకు గురి చేస్తే దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ జెడ్పీటీసి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగభూషణ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సాయ రెడ్డి, మాజీ సర్పంచ్ జావీద్దోన్, సాయ రెడ్డి, కిషన్ సెల్ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, బోధన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కార్తిక్ యాదవ్,మండల యూత్ అధ్యక్షులు గైని కిరణ్, మాజీ ఎంపీటీసీ సాయిలు, కాంగ్రెస్ నాయకులు ధనుంజయ్,సాయిబాబాగౌడ్,లచ్చవార్ నితిన్, లింగం, సాయిబాబా గౌడ్, సురేష్, సద్దాం, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## ఎంపీ కృషి తోనే పసుపు బోర్డు

(మొదటి పేజి తరువాయి)

అయిందని తెలిపారు. దేశంలో అనేక రాష్ట్రాలలో పసుపు సాగు చేస్తున్నారని గంగారెడ్డి తెలిపారు. ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకొని నిజామాబాద్ లోనే పసుపు బోర్డు జాతీయ కార్యాలయం ఏర్పాటు చేయించారని అన్నారు.పసుపు రైతుల సంక్షేమమే ధ్యేయంగా తాను పని చేస్తానని పల్లె గంగారెడ్డి తెలిపారు.బోర్డు ఏర్పాటు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులకర్ణి, స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ ద్వారా 107 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ

(మొదటి పేజి తరువాయి)

దొరికే అవకాశం ఉందన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం లో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ ఎస్ ఐ, 10 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత (7) రోజులలో ఈ టీం అధికారులు 107 ఫోన్ లను రికవరీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 107 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సభ్యులందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు. ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగుతుందని. జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి ఆర్ ఎస్ ఐ శ్రీ. బాలరాజ్ ను సంప్రదించి (8712686114) ఫోన్ కు సంభందించిన వివరాలు చూపించి తీసుకోవాలన్నారు.



## రాజీవ్ యువ వికాసం ఎంపికను తరిగా పూర్తి చేయాలి

**సూర్య /కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్, జిల్లాస్థాయి అధికారులు మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఏ పి ఎం లు, ఏ పి వో లతో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, ఉపాధి హామీ నీటి సంరక్షణ పనుల అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ వికాసం లో 50,000, ఒక లక్ష రుణాలు ఎంపిక రేపటి లోపు పూర్తిచేయాలని, నీటి సంరక్షణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. వన మహోత్సవం కి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు.

## పోక్సో కేసు నమోదు

**సూర్య,భీమ్‌గల్:**

మైనర్ కి గర్భవతిని చేసిన కేసులో యువకునిపై పోక్సో కేసు నమోదు చేసినట్టు ఎస్సై మహేష్ తెలిపారు. మైనర్ బాలిక (15) 7వ తరగతి వరకు చదువుకొని ఇంటి దగ్గరనే ఉంటుంది. జీవనోపాధి గురించి కాలీ సీసాలు, స్క్రాప్ ఏరుకుంటూ జీవిస్తున్నది. బడా భీమ్‌గల్ గ్రామంలో బాధితురాలు నానమ్మ దగ్గరికి వెళ్ళగా అక్కడ అదే గ్రామానికి చెందిన వ్యక్తి తో పరిచయం ఏర్పడింది. బాధితురాలికి మాయ మాటలు చెప్పి బాధితురాలను బలవంతంగా మానభంగం చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రస్తుతం బాధితురాలు గర్భవతి అయినది. కేసు విషయంలో పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసిన తర్వాత దర్యాప్తు నిమిత్తం ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు వచ్చి ఇన్వెస్టిగేషన్ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## రైతు రాజ్యం అని చెప్పుకొనే కాంగ్రెస్ ప్రభుత్వం

# రైతులను అన్నిట్లో నట్టేట ముంచింది

**సూర్య రామారెడ్డి/ కామారెడ్డి**

బిఆర్ఎస్ పార్టీ రామారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేలా శ్రీనివాస్ తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రామారెడ్డి మండలంలో 17 వేల ఎకరాలలో వరి సాగు చేయడం జరుగుతుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రామారెడ్డి మండలానికి 200 బ్యాగులను జిలుగు విత్తనాలను ఇవ్వడం జరిగింది. 200 బ్యాగులు 500 ఎకరాలకు కూడా సరిపోవడం జరగదు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వము 30 కిలోల బ్యాగును 840 కి ఇస్తే రైతుల ప్రభుత్వము ఇందిరమ్మ ప్రభుత్వము అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వము 30 కిలోల జిలుగు బ్యాగును 2140 రూపాయలకు ఇవ్వడం జరుగుతుంది.అంటే గత



ప్రభుత్వాని కంటే రెండు రేట్లు పెంచి రైతుల నడ్డి విరచడం జరుగుతుందన్నారు .ఇప్పటివరకు వరి ధాన్యానికి బోనస్ కూడా చెల్లించకుండా కాలయాపన చేస్తుందన్నారు.రామారెడ్డి మండల కేంద్రంలో సుమారు బోనస్ రూపంలో రావలసిన డబ్బు ఒక కోటి 50 లక్షల వరకు రైతులకు ఖాతాలలో జమ చేయవలసిన రూపాలను ఇంతవరకు జమ చేయడం జరగలేదు పూర్తిగా రుణ మాఫీ కూడా కాలేదన్నారు. ఎకరానికి 15 వేల రూపాయలు చెప్పి 12,000 రూపాయలను అది కూడా అందరి రైతులకు ఇవ్వకుండా రైతు భరోసాను కాలయాపన చేయడం జరుగుతుంది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వము మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదు అని రాబోయే రోజులలో రైతులతో గెలిచిన మీ ప్రభుత్వానికి రైతులు తగిన గుణపాఠం చెప్తారని వారన్నారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు గంగారం, రాజు, మాజీ ఎంపీటీసీ రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ పోతునూరి ప్రసాద్ , మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మైపాల్, మాజీ బి ర్ యస్ పార్టీ గ్రామ ప్రసిడెంట్ Dr సుధాకర్, లక్ష్మణ్, కడెం బైరు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తప్పని సరి బిల్లు ఇవ్వాలి

**- వ్యవసాయ శాఖ అధికారి హరీష్ కుమార్ వెల్లడి**

**సూర్య మోర్తాడ్**

ఎరువులు, విత్తనాలు, మందులు, ఖరీదు చేసినప్పుడు సంబంధిత రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని మోర్తాడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి హరీష్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల విత్తన డీలర్ల పలు దుకాణాలను అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్లకు పలు సూచనలు చేశారు. విత్తన డీలర్లు తప్పనిసరిగా లైసెన్స్ కాల పరిమితి చూసుకోవాలని, తెచ్చిన ప్రతి విత్తనానికి ఇన్వాయిస్ కాపీ, ప్రిన్సిపల్ సర్టిఫికెట్, తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. దుకాణాలలో లభించే విత్తనాలకు సంబంధించిన స్టాక్ బోర్డు, స్టాక్



వివరాలు, దుకాణం బయట ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దుకాణాలలో నిలువ ఉన్న ఫిజికల్ స్టాక్ తో పాటు స్టాక్ రిజిస్టర్ లోని వివరాలు పరిశీలించిన ఒకేవిధంగా ఉండాలని స్పష్టం చేశారు. అన్ని లైసెన్సులకు సంబంధించిన రిజిస్టర్లను విధిగా మెయింటైన్ చేయడం తోపాటు తప్పనిసరిగా మండల వ్యవసాయ అధికారితో సంతకం చేయించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో లూజు సీడ్ అమ్మ రాదని, ఎప్పటికప్పుడు వచ్చిన స్టాక్ రిజిస్టర్లో ఎంట్రీ చేయాలని, వివరాలు తప్పుగా ఉండకూడదని అన్నారు. దుకాణానికి సంబంధించిన అన్ని లైసెన్స్ పత్రాలు లను కనబడే విధంగా డిస్ప్లే చేయాలని తెలిపారు. ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, కాల పరిమితి ముగిసిన విత్తనాలు, ఎరువులు, మందులు, అమ్మకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరీష్ కుమార్ తో పాటు విత్తనా డీలర్లు దేవరాజ్, శ్రీనివాస్, మల్లేష్ , సునీల్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి

**- పిడిఎస్యు (s) టి ఎస్ పి విద్యార్థి సంఘాల డిమాండ్**

**సూర్య- బాన్సువాడ**



ప్రభుత్వ విద్యా సంస్థలో మౌలిక వసతులు కల్పించాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం,తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిది గృహంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్ టిఎస్పి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ లు మాట్లాడుతూ 2025-26 కు గాను విద్యాసంవత్సరం ప్రారంభం కానుంది అన్నారు. జూన్ 12 నుండి విద్యా సంస్థలు పునః ప్రారంభం కాబోతున్నాయన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకునే పేద, మధ్యతరగతి, విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఫ్యాన్ లు, కంప్యూటర్ ల్యాబ్స్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. విద్యాసంస్థలు ప్రారంభం నుండే ప్రభుత్వం విద్యార్థులకు వెనువెంటనే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లు సకాలంలో పూర్తి స్థాయిలో అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు నాయకులు రమేష్, సాయి, లక్ష్మణ్ టి ఎస్ పి నాయకులు విట్టల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలానికి 200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మండలానికి స్కూల్ తీసుక రావడానికి కృషి చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ల చిత్రపటాల కు లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం పాలాభిషేకం చేసారు. మండలంలోని మోతే శివారులో నిర్మించనున్న స్థలం దగ్గర వారికి పాలాభిషేకం చేశామని మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ తెలిపారు. ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కృషితో ఈ స్కూల్ మండలానికి రావడం సంతోషించదగ్గ విషయమన్నారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రెండు కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు, టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు వంజరి ఎల్లమయ్య, దురుశెట్టి అశోక్,కౌడ రవి,సుప్పాల రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామాల్లో సామాజిక తనిఖీలు

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని గ్రామాల్లో గురువారం నుండి 2024- 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనుల వివరాల పై సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్ఆర్ఈజీఎస్



సామాజిక తనిఖీ కోఆర్డినేషన్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ 2024- 2025 ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన వివరాలను సామాజిక తనిఖీ బృంద సభ్యులు పకడ్బందీగా తనిఖీలు చేయాలన్నారు.ఈ సమావేశంలో ఆయనతో పాటు మండల ఎన్ఆర్ఈజీఎస్ ఎపిఓ శివకుమార్, ఎస్ఆర్పి సాంబశివరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సామాజిక తనిఖీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

**- దోమకొండ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్**

**సూర్య దోమకొండ**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మండలంలోని ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు ఆయన గ్రామ కార్యదర్శిలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామాల వారిగా సమీక్ష నిర్వహించారు అలాగే రేషన్ కార్డుల సర్వేను పూర్తి చేయాలని ఆయన సూచించారు.ఎల్ఆర్ఎస్ పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ నాయకులు

**సూర్య- బాన్సువాడ రూరల్**

సేవా కార్యక్రమాలలో విస్తృతంగా పాలుపంచుకుంటున్న ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ నాయకులు దానం చేశారు. బుధవారం బాన్స్వాడ ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ లో గర్భిణీ స్త్రీల కోసం ఫౌండేషన్ నాయకులు షేక్ అహ్మద్ రక్త దానం చేసారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ నాయకులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ 18 - 60 ఏళ్ళ వయసున్న వారు ఎవరైనా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, మరొకరి ప్రాణాలను కాపాడే ప్రాణ దాతలు అవుతారనన్నారు. రక్త దానం వల్ల బిపి కంట్రోల్ లో ఉండటం, కోలేస్ట్రాల్ తగ్గడం, గుండె పోటు రాకుండా, వ్యాధినిరోధక శక్తి పెరగడం వంటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.



## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

**సూర్య- బిక్కనూర్**

విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ చెప్పారు. బుధవారం మండలానికి చెందిన పదవ తరగతిలో



ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను శాలువా కప్పి ఘనంగా సత్కరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమని, భవిష్యత్తులో చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించి తాము కన్న తల్లిదండ్రులతో పాటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించాడు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన గ్రామస్తులు

**సూర్య ఏర్గట్ల**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలో ని భట్టాపూర్ గ్రామంలో బుధవారం రోజు స్థానిక గ్రామ కార్యదర్శి ఆకుల రవి, కాంగ్రెస్ నాయకులు బాలి శ్రీనివాస్, షేక్ కరీం లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇల్లకు భూమి పూజ



చేసారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కొలతలు నిర్ధారించుకొని ఇల్లు నిర్మించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ తో పాటు దేశ చరిత్ర మొత్తాన్ని వక్రీకరించారు

**- జమ్మూ కాశ్మీర్ స్టడీ సెంటర్ దక్షిణ భారత ఇన్చార్జ్ ఎన్ వి కె ప్రసాద్**

**సూర్య బోధన్**

స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ఉద్దేశపూర్వకంగానే భారతీయ చరిత్ర వక్రీకరణ జరిగిందని ఈ దేశం కోసం తమ సర్వస్వాన్ని అర్పించిన ఎందరో మంది మహనీయుల పేర్లను కూడా చరిత్ర పుస్తకాలలో లిఖించలేదని ఈ దేశానికి తీరని అన్యాయం చేసిన విదేశీ ఆక్రమణదారులను హీరోలుగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందని జమ్మూ కాశ్మీర్ స్టడీ సర్కిల్ కన్వీనర్ దక్షిణ భారత ఇన్చార్జ్ ఎన్వికె ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్ ప్రాంతం ప్రపంచంలోనే అతి సుందరమైన ప్రాంతంగా కీర్తించబడిరదని. అలాంటి కశ్మీర్ ప్రాంతం ఎంతోమంది విచ్ఛిన్నకర శక్తుల చేతిలో దాడులకు గురై ఈరోజు ఉగ్రవాదుల స్థావరంగా మారడానికి కారణం దశాబ్దాలుగా రాజకీయ ప్రయోజనాల కోసం కాశ్మీర్ ను వాడుకున్న నాయకుల తప్పిదాలు మాత్రమేనని ఆయన వ్యాఖ్యానించారు. కాశ్మీర్ భారతమాత యొక్క శిరస్సు వంటిదని శిరస్సులేని శరీరానికి ప్రాణమే లేదని అలాంటి కాశ్మీర్‌ను అల్లకల్లోలం చేయటానికి ఎంతోమంది విచ్ఛిన్నకర శక్తులు విదేశీ విద్రోహక శక్తులు చ్కెనా పాకిస్తాన్ వంటి దేశాలు కాచుకొని కూర్చున్నాయని అవకాశం వచ్చిన ప్రతిసారి




కాశ్మీర్ మీద విషం వెళ్లగక్కుతూనే ఉన్నారని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వము కాశ్మీర్ విషయంలో ఎంతో నిబద్ధతతో పనిచేయటమే కాకుండా తరతరాలుగా కాశ్మీరీలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనటంలో నిమగ్నమైందని ఇది భారతీయులందరికీ శుభపరిణామం అని ఆయన తెలిపారు. కాశ్మీర్ ఫైల్స్ సినిమాలో చూపించిన హింసకాండ కేవలం ఐదు శాతం మాత్రమేనని అంతకు మించిన భయంకరమైన హత్యాకాండ కాశ్మీర్లో కొనసాగిందని, పరిస్థితులు చేయి దాటితే దేశం మొత్తంలో కాశ్మీర్ లాంటి వాతావరణాన్ని సృష్టించడం కోసమే విచ్ఛిన్నకర శక్తులు ఈరోజుకి పనిచేస్తున్నాయని వారందరి నుంచి ఈ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు మీద ఉన్నదని వారు గుర్తు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రిన్సిపల్ యార్లగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతీయులందరూ భారతమాతను తమ యొక్క దేవతగా ఆరాధించాల్సిన సమయం ఆసన్నమైందని స్వామి వివేకానందుడు సూచించిన మాటను గుర్తు చేశారు, కాశ్మీర్ యొక్క చరిత్రను చదివినప్పుడు గుండె ఆవేదనతో కదిలిపోయిందని ఆయన వ్యాఖ్యానించారు, స్వాతంత్ర వీర సావర్కర్ జయంతి సందర్భంగా ఇతిహాస సంకలన సమితి వారు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. కార్యక్రమానికి సభా అధ్యక్షత వహిస్తూ స్వాగత ఉపన్యాసం చేసిన జిల్లా యువజన అధికారిని, ఇతిహాస సంకలన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్కెలి బెల్లాల్ మాట్లాడుతూ చరిత్ర అధ్యయనం చేయడం వాస్తవాలతో కూడిన చరిత్రను భావితరాలకు అందించడం కోసమే మా సంస్థ పనిచేస్తున్నదని చరిత్ర పట్ల ఆసక్తి అనురక్తి కలిగిన వారందరికీ తమతో కలిసి పనిచేయటానికి ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏక చక్ర సేవా సమితి అధ్యక్షులు అంకు మహేష్, బోధన్ నగర వివిధ సామాజిక సంస్థల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీని కలిసిన ఉద్యమకారులు

**సూర్య- బాన్సువాడ రూరల్**



బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డిని బుధవారం మలిదశ ఉద్యమకారులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు. ఉద్యమ సమయంలో వారు చేసిన కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉడుత గంగాధర్ గుప్త, మండల ప్రధాన కార్యదర్శి గంజివార్ చందు, భీమ్ నాయక్, కృష్ణ, కాల్వ శ్యామ్, భాస్కరగౌడ్, ఎర్రవటి సాయిబాబా, పవన్, మహేష్, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేటలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**సూర్య , నాగిరెడ్డిపేట్**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్ టీ రామారావు జయంతి నీ బుధవారం నాగిరెడ్డిపేట్ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనం తరం స్థానిక ప్రభుత్వ , ప్రవేట్ ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి ఎన్టీఆర్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రాజ్ దాస్, మాజీ జడ్పీటిసి జయరాజ్, నాయకులు మోహన్ గౌడ్, రామ కిష్టయ్య ,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

**సూర్య రెంజల్**

వాహనాలను తనిఖీ చేసి జరిమానాలను విధించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళ్తే మండలంలోని సాటపూర్ మరియు పోలీస్ స్టేషన్ ప్రాంతంలో వచ్చిపోయే ద్విచక్ర వాహనదారులను తనిఖీ చేయగా సుమారు 20 మందికి జరిమానాలను విధించినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీలో ఇద్దరికీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయగా నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించవద్దని ఎస్ఐ సూచించారు. ఈ తనిఖీ నిర్వహణలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ ఎన్నికలకు సంసిద్ధమవుతున్న విద్యావంతుడు

**- కరపత్రాల ద్వారా విన్నూత ప్రచారం**


**సూర్య- బాన్సువాడ**



సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాకముందే గ్రామాల్లో రాజకీయ వేడి మొదలైంది. సర్పంచ్ ఎన్నికల్లోపోటీ చేయాలనుకునేవారు ఇప్పటినుంచే ప్రచారాలు మొదలుపెట్టారు. బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామానికి చెందిన ఉన్నత విద్యావంతుడు తనను సర్పంచిగా గెలిపిస్తే గ్రామానికి చేయబోయే పనులను కరపత్రాలు ద్వారా ప్రసారం చేస్తున్నారు. బుధవారం బాన్సువాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మిర్జాపూర్ గ్రామానికి చెందిన సబ్బిడి రమేష్ తన సన్నిహితులతో కలిసి సర్పంచ్ ఎన్నికల మేనిఫెస్టోను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెస్సీ ,పీహెచ్డి స్కాలర్ మాజీ విద్యార్థి ఉద్యమ నాయకుడునన్నారు. గ్రామానికి సంబంధించిన నాయకుడు చట్టబద్ధమైన వ్యక్తి ఉన్నట్లయితే గ్రామంలో 100 కుటుంబాలు బాగుపడతాయి అన్నారు. గ్రామ ప్రజలు చట్ట విరుద్ధమైన నాయకుని ఎన్నుకున్నట్లయితే ఆ ఎన్నుకున్న వ్యక్తి కుటుంబం మాత్రమే బాగుపడుతుందన్నారు. కాబట్టి రాబోయే సర్పంచ్ ఎన్నికలలో మీర్జాపూర్ గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పడుతాన్నారు. కార్యక్రమంలో బాలరాజు శ్రీనివాస్ , సాయిలు,దేవిసింగ్, రాజు, శ్యామ్ కుమార్ నియోజవర్గ నాయకులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి

**సూర్య -బాన్సువాడ రూరల్**



రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు మానలా మోహన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసులు కార్యకర్తలకుపిలుపునిచ్చారు. బుధవారం బాన్సువాడ పట్టణంలో ని శ్రీనివాస గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజలకు చేరువయ్యామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానికఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికునిలా పార్టీ కోసం కష్టపడాలన్నారు. పార్టీ కోసం కష్టపడేకార్యకర్తలకు పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, పుష్పాల శంకర్, అజీమ్ , కాలిక్, నార్ల సురేష్, ఎజాజ్, నియోజవర్గంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



మండల బిఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు డబుల్ బెడ్ రూమ్ లపై ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టడం హాస్యాస్పదమన్నారు. మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ లు కట్టి పది సంవత్సరాలు అయినా కూడా లబ్ధిదారులను ఎంపిక చేసి అధికారంలో ఉన్నప్పుడు వారికి అందజేయకుండా కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటన్నారు. డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించిన అప్పటి బిఆర్ఎస్ మంత్రుల, ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నా చేయాలన్నారు. నిరుపేదల ఆత్మగౌరవం కోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుంటే ఓర్వలేక ప్రభుత్వంపై బూడిదజల్లే పనులు మానుకోవాలన్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు భీమ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో సర్పంచులకు చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా కెసిఆర్ ఎగనామం పెట్టాడని, అప్పటి ప్రభుత్వం చేసిన బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేస్తే కేవలం తమ ఉనికి కోసం పోలీస్ స్టేషన్ కు పోయి తమను అరెస్టు చేశారని పత్రికా సమావేశాలు నిర్వహించడం అవివేకం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు అడ్డు రాకుండా సహకారం అందించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. మరోసారి ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్ ఉన్నారు

## ఎన్ ఎస్ యు ఐ నాయకుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య- బిక్కనూర్**



మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కమ్మరి అశోక్ బుధవారం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తక్షణ సహాయం కింద అందజేసిన 20వేల రూపాయల నగదును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపారి భీమ్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా కమ్మరి అశోక్ పార్టీకి ఎనలేని సేవలు చేశాడని, అశోక్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగాల కిష్ట గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్ పార్టీ నాయకులు ఉన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు సీజ్

**సూర్య/లింగంపేట్**



అనుమతి లేకుండా అక్రమ ంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ప్రొబేషనరీ ఎస్సై రాఘవేందర్ తెలిపారు. లింగంపేట్ మండల పరిధిలోని ఎక్కపల్లి గ్రామానికి చెందిన ల్యాగల గోపాల్, నీల శంకర్ లకు చెందిన రెండు ట్రాక్టర్లలో అనుమతి లేకుండా పోల్కంపేట్ పెద్ద వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీసు సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఇసుక తరలించేందుకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు 102 వ జయంతి

**సూర్య/లింగంపేట్**



లింగంపేట్ మండలం కేంద్రంలోని బుధవారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతిని తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి జండా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు దేమే కమ్మరి రాజు మాట్లాడుతూ తెలుగువారికి నందమూరి తారకరామారావు చేసిన సేవలు ఎప్పుడు మరిచిపోలేమని అన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం కార్యకర్తలను కలుపుకొని ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో గ్రామ కమిటీలు,మండల కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షు డు భీమ్రావు, కార్యకర్తలు కమ్మరి కృష్ణ,బోగిరి రాజు, కాశీరాం, కురుమ దత్తయ్య, కమ్మరి నర్సింలు, గంగయ్య, కాశిరాం, చాకలి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.